ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 22.03.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. చట్ట సభల నియోజకవర్గాల పునర్విభజనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో మొదటి జేఏసి సమావేశం చెన్నైలో జరుగుతోంది.
2. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంటు పథకం కింద బకాయిలను విడతల వారీగా త్వరలోనే విద్యార్థులకు చెల్లించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.
3. ఈరోజు ప్రపంచ జల దినోత్సవం జరుపుకుంటున్నారు. నీటి సంరక్షణపై రాష్ట్ర వ్యాప్తంగా పలు అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి.
4. రాష్ట్రంలో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలకు పలు చోట్ల పంట నష్టం జరిగింది. ఈరోజు, రేపు ఈదురుగాలులతో వడగండ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

**DELIMITATION-CHENNAI- MEETING**

చట్ట సభల నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో డీఎంకే పార్టీ ఆధ్వరంలో బీజేపి యేతర రాష్ట్రాల నాయకులతో మొదటి జేఏసి సమావేశం ఈ ఉదయం ప్రారంభమైంది. దక్షిణ రాష్ట్రాలతో సహా 7 బీజేపి యేతర రాష్ట్రాలకు చెందిన 20కి పైగా రాజకీయల పార్టీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీపీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కే. తారక రామారావు పాల్గొన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన

ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోపిస్తున్నారు. ప్రారంభ ప్రసంగంలో తమిళనాడు స్టాలిన్ మాట్లాడుతూ ... ఈ పరిస్థితిని విశ్లేషించేందుకు నిపుణుల కౌన్సిల్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.

NSD

**FEE REIMBURSEMENT-ASSEMBLY**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంటు పథకం కింద బకాయిలను విడతల వారీగా త్వరలో చెల్లించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున ఒక ప్రశ్నకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క సమాధానమిస్తూ... ఈ విషయం చెప్పారు. ఇప్పటి వరకు వరకు 5 వేల 520 కోట్ల రూపాయిల ఫీజు రీ ఇంబర్స్ మెంట్ బకాయిలు ఉన్నట్లు చెప్పిన మంత్రి , ఇందులో 4 వేల కోట్ల రూపాయిలు పైగా గత ప్రభుత్వ హయాంలోని బకాయిలేనని పేర్కొన్నారు. ఇప్పటికే 1,200 కోట్ల రూపాయిల బకాయిల చెల్లింపుకు టోకెన్లు జారీ చేసినట్లు చెప్పారు. విద్యార్థుల సర్టిఫికెట్లను ఆయా కళాశాల యాజమాన్యాలు నిలిపివేయటాన్ని పలువురు సభ్యులు ప్రస్తావించటంపై స్పందిస్తూ , ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కళాశాల యాజమాన్యలతో సమావేశమై , వారికి బకాయిల చెల్లింపు విషయంలో హామీ ఇచ్చారనీ , విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేయవద్దని వారిని కోరినట్లూ మంత్రి వివరించారు.

**(Soundbyte-అనసూయా సీతక్క)**

----MSL

**మహిళా పారిశ్రామిక వేత్తలు:**

మహిళా పారిశ్రామిక వేత్తలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు రాష్ట్ర స్థాయిలో మహిళా పారిశ్రామిక వేత్తల ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి D శ్రీధర బాబు చెప్పారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. మహిళా పారిశ్రామిక వేత్తలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలిస్తున్నట్లు వివరించారు. ప్రతి నియోయజకవర్గంలో మినీ పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని, ఈ ఏడాది 20 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసేందుకు బడ్జెట్ లో నిధులను కూడా పొందు పరిచినట్లు మంత్రి వివరించారు. ప్రతి పారిశ్రామిక పార్క్ లో మహిళల కోసం ముఖ్యంగా, MSMEల కోసం కొంత భాగాన్ని కేటాయించనున్నట్లు మంత్రి వివరించారు.

(Soundbyte-D శ్రీధర బాబు)

---MSL

**WORLD WATER DAY**

ఈరోజు ప్రపంచ జల దినోత్సవం జరుపుకుంటున్నారు. నీటి ప్రాముఖ్యత , దాని సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి రాష్ట్ర వ్యాప్తంగా పలు స్వచ్ఛంద సంస్థలు , సామాజిక కార్యకర్తలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ తీసుకుంటున్న కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని , నీటిని పొదుపుగా వాడుకుని, భూగర్భ జలాలను కాపాడుకుందామని చెప్పారు.

PTC, HYD

**WATER DAY BYTE**

అవసరానికి మించి బోర్ బావులు వెయ్యకుండా , ఉన్నంతనే నీటిని వాడుకుని ఆరుతడి పంటలు వేసుకోవాలని నిర్మల్ జిల్లా భూగర్భ జలశాఖ అధికారి శ్రీనివాస్ చెప్పారు. ప్రపంచ

జల దినోత్సవం సందర్భంగా ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ.....

**(BYTE)**

**PTC, NIRMAL**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**WAVES-2025**

అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం 'వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్-వేవ్స్-2025 నిర్వహిస్తోంది. జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మే 1నుంచి 4 వరకు ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ లో ఈ కార్యక్రమం జరగనుంది. వేవ్స్-2025లో మీడియా నిపుణులు , కంటెంట్ క్రియేటర్లు , పెట్టుబడిదారులు తమ మీడియా ఉత్పత్తులు , ఆవిష్కరణలను ప్రదర్శించడం ద్వారా వాటిని ప్రపంచ దిగ్గజాలకు పరిచయం చేసే అవకాశం కల్పిస్తుంది. 30 మందికి పైగా మంత్రులు , అగ్రశ్రేణి ప్రపంచ సీఈవోలు హాజరయ్యే ఈ వేవ్స్ 2025... నెట్‌వర్కింగ్ తో పాటు వ్యాపార విస్తరణకు అనువైన వేదికగా నిలవనుంది.

PN

**DCP ACCIDENT**

హైదరాబాద్ లోని హయత్ నగర్ లో ఈ తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో అడిషనల్ డీసీపీ టిఎం నందీశ్వర బాబ్జీ మృతి చెందారు. హైదరాబాద్-విజయవాడ రహదారిపై లక్ష్మా రెడ్డి పాలెం వద్ద వాకింగ్ చేస్తుండగా ఆంధ్ర ప్రదేశ్ ఆర్టీసీ బస్సు ఢీ ఆయన్ను కొట్టడంతో ,

అక్కడికక్కడే ఆయన ప్రాణాలు విడిచారు. కాగా, ఆయన తెలంగాణ డీజీపీ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్నారు.

పీటీసీ, రంగారెడ్డి

**WEATHER UPDATE:**

రాష్ట్రంలో ఈరోజు , రేపు ఈదురుగాలులతో వడగండ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ , కరీంనగర్, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేయగా , ఉమ్మడి రంగారెడ్డి , హైదరాబాద్, నల్లగొండ, మహబుబ్ నగర్, మెదక్ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. కాగా , నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలకు పలు జిల్లాల్లో భారీగా పంట నష్టం జరిగింది. హైదరాబాద్ లో పలు చోట్ల ఈదురుగాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఆసిఫాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో నిన్న సాయంత్రం కురిసిన గాలివానతో మామిడి , జొన్న, వరి పంటలు దెబ్బతిన్నాయి. జిల్లాలో నష్టం అంచనా వేస్తున్నట్లు వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. నిర్మల్ జిల్లాలోని కుంటాల, ముధోల్, బైంసా మండలాల్లో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మొక్కజొన్న కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట , చందుర్తి, వేములవాడ రూరల్ , ఇల్లంతకుంట మండలాల్లో కురిసిన వడగండ్ల వర్షానికి చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. పలు చోట్ల వరి , మామిడి పంటలు దెబ్బతిన్నాయి. కరీంనగర్ జిల్లా, చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామంలో 35 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది.

PN/PTC-Nirmal, Karimnagar, Asifabad, Siricilla

**FARMER BYTE**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో వడగళ్ల వానకు పంట నష్టపోయిన రైతు పాల్తే రతి లాల్, మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

(BYTE)

**IPL UPDATE**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా రేపు మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఉప్పల్ మైదానంలో జరిగే మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు , రాజస్థాన్ రాయల్స్ జట్టుతో తలపడుతుంది.

Desk

**WARANGAL**

రైతు ఉత్పత్తిదారుల సంఘాల రాష్ట్ర స్థాయి మేళా వరంగల్ జిల్లాలో ఈ నెల 25 నుండి 27 వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వివిధ శాఖల జిల్లా స్థాయి అధికార్లతో ఈరోజు సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు.

పిటిసి, వరంగల్